# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 11 అక్టోబరు, 2025 | పేజీలు : 08


భగ్గుమన్న ఓరుగల్లు





మెయిన్‌లో

## హామీలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి



**ప్రజాపక్షం/ములుగు:**కాంగ్రెస్ పార్టీ పథకాలను, హామీలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్యల సూచనల మేరకు వెంకటాపూర్ మండలంలోని అందుగులమెది గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి పాల్గొన్ని మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుల పాత్ర అనేది అన్నింటిలో ఎంతో ముఖ్యమని అన్నారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ప్రత్యేక కథనంతో కొనసాగాలని, ప్రతి ఒక్క ఇంటికి కాంగ్రెస్ పార్టీ అమలుచేసిన పథకాలను ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్(రామప్ప) యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కట్టెకోళ్ల వెంకటేష్, యూత్ నాయకులు మేకల రాజేష్, బత్తుల రాజేస్, పల్లగొండ శ్యామ్, పనికల రాజు, వెంకటస్వామి, బీరెల్లి రవితేజ, బండ నితిన్, రాకేష్, శ్రీను, రాజు, లక్ష్మీ నారాయణ, రాజేష్, వంశీ, మహేష్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కిష్టారెడ్డి రహదారిలో
# జంక్షన్ల అభివృద్ధి



శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి

**ప్రజాపక్షం/ రాంచంద్రాపురం :**కోటి 50 లక్షల రూపాయలతో బీరం గూడ. కిష్టారెడ్డి రహదారి పరిదిలో జంక్షన్ల అభివృద్ధి పనులు ,జంక్షన్లలో మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నట్లు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి వెల్లడించారు. బీరం నుండి కిష్టారెడ్డి పేట ఔటర్ రింగు రోడ్డు వరకు 68 కోట్ల రూపాయలతో చేపట్టిన 100 పీట్ల రహదారి విస్తరణలో భాగంగా మండే మార్కెట్ జంక్షన్ గ్రీన్ ఫీల్డ్ జంక్షన్ పటేల్ గూడ

తరువాయి 2లో

## ఖైరతాబాద్ పిసిసి అబ్జర్వర్‌గా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ఖైరతాబాద్ పిసిసి అబ్జర్వర్‌గా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి నియమితులయ్యారు. రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షుల నియామక కసరత్తు వేగవంతమైంది.

ఈ ప్రక్రియను పర్యవేక్షించడానికి వివిధ జిల్లాలకు చెందిన పీసీసీ అబ్జర్వర్లను నియమించారు. ఇందులో భాగంగానే పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని ఖైరతా బాద్ జిల్లా పీసీసీ అబ్జర్వర్‌గా నియమించారు.ఈ నెలాఖరులోగా అన్ని జిల్లాలకు డీసీసీ అధ్యక్షుల నియామకాన్ని పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించడం జరిగింది.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి

జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** బతుకమ్మ కుంట వినియోగంలోకి తీసుకువచ్చేందుకు అభివృద్ధి పనులు అతి త్వరగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం జేసి పింకేష్‌కుమార్‌తో కలిసి బతుకమ్మ కుంటలో జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రూ. కోటి 50 లక్షల రూపాయలతో ప్రారంభించిన బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు దాదాపు పూర్తి అయ్యాయని మిగతా పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పంచతత్వ పార్క్, బండ్ ప్లాంటేషన్ పనులను త్వరగా అయిపోతే బతుకమ్మ కుంట ప్రజలకు ఆహ్లాద వాతావరణాన్ని కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు




### జవాబుదారీతనం పెంపొందించడంలో
# సమాచార హక్కు చట్టం పాత్ర కీలకం

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు కోరిన సమాచారాన్ని నిర్దేశిత వ్యవధిలోగా అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమాచార హక్కు చట్టం 2005 వారోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంలో సమాచార హక్కు చట్టం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందించడం ప్రతి అధికారి బాధ్యతగా భావించాలని సూచించారు. అలాగే స్వచ్ఛందంగా ఇవ్వాల్సిన సమాచారాన్ని పౌరులకు సులభంగా అందుబాటులో ఉంచే విధంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. అంతకుముందు ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బందితో సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందిస్తానని, స్వచ్ఛందంగా ఇవ్వవలసిన సమాచారాన్ని పౌరులకు అందుబాటులో ఉండేలా వ్యవహరిస్తారని, పనితీరులో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పాటిస్తూ పని చేస్తానని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఎస్డిసి రమేష్, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యం

### తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ధీరజ్‌కుమార్

**ప్రజాపక్షం/తొర్రూరు :** ప్రతీ ఒక్క మానవునికి మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమని తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ధీరజ్ కుమార్ అన్నారు. మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్‌రాజు, వైద్యాధికారి డాక్టర్ బి.నందనాదేవిలతో కలిసి జడ్జి ధీరజ్‌కుమార్ మాట్లాడుతూ మానవ వికాసానికి మానసిక ఆరోగ్యం ఎంతో కీలకమన్నారు. మానసికంగా, శారీరకంగా దృఢంగాఉండాలంటే మంచి అలవాట్లు అలవర్చుకోవాలన్నారు. సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. మానసిక ఆరోగ్యం సరిగా లేకపోతే నేర ప్రవృత్తి పెరుగుతుందన్నారు. డాక్టర్ సుగుణాకర్‌రాజు మాట్లాడుతూ మానసిక రుగ్మతతో బాధపడేవారు తప్పనిసరిగా వైద్య నిపుణులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మీరాజ్, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మానస, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**మృతుల కుటుంబాలకు బిఆర్ఎస్ నాయకుల పరామర్శ...**

తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డుకు చెందిన తాఫీ కార్మికుడు, తొర్రూరు గ్రామ పంచాయతీలో పారిశుద్ధ కార్మికుడిగా పని చేసిన మంగళపల్లి చిన్న వీరయ్య మృతి చెందగా పార్థివదేహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు రాయిశెట్టి ఉపేందర్, మంగళపల్లి హుస్సేన్, అడ్వకేట్ యాకేందర్, గూడెల్లి దయాకర్, ఆటో రాజు, గార వీరస్వామి, మంగళపల్లి నాగరాజు, అడ్వకేట్ చిలుక భాస్కర్, బీఆర్ఎస్ కార్మిక విభాగం టూ వీలర్స్ మెకానిక్ యూనియన్ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 13న ఏఐసిసి అబ్జర్వర్ జాన్సన్ అబ్రహం జిల్లాకు రాక

### ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఏఐసీసీ అబ్జర్వర్ జాన్సన్ అబ్రహం ఈ నెల 13 నజిల్లాకు రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి కోసం పోటీపడ దలచిన ఆశావా హులు తమ దరఖాస్తులను భూపాలపల్లిలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (సత్తన్న ఆఫీస్) లో శనివారం నుండి సమర్పించవచ్చని తెలిపారు. అలాగే, దరఖాస్తుల స్వీకరణ సమయంలో తానే జిల్లా కార్యాల యంలో అందుబాటులో ఉంటానని అయిత ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా అధ్యక్ష పదవికి ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు తమ దరఖాస్తులను వ్యక్తిగతంగా సమర్పించగలరని ఆయన సూచించారు.

## షీ టీమ్ అవగాహన సదస్సు




**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో కమలాపురం ఆదర్శ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం మహిళల భద్రత కొరకు షీటీమ్ తెలంగాణ పోలీస్ వారు తీసుకుంటున్న చర్యలను గూర్చి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు ముఖ్యంగా యువతులు తమ బద్రత కోసం 181 నం ద్వారా సహాయం కోరవచ్చని అదే క్రమంలో ఒంటరిగా ప్రయాణం చేసెటప్పుడు. టిసేఫ్ యాప్ ఎలా ఉపయోగించాలి అని తెలియచేసారు. విలువలతో కూడిన జీవతం గడపటం ద్వారా కుటుంబము తద్వారా సమాజము సంతోషంగా ఉంటుందని తెలియచేసారు. ఇదే క్రమంలో ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు ఎలాజరుగుతున్నాయో వాటినుండి ఎలా బయటపడాలో విద్యార్థులకు వివరించారు సైబర్ నేరబాధితులు 1930 నంబర్ కి వెంటనే ఫోన్ చేసి సహాయం పొందవచ్చని ఈ సందర్బంగా తెలియచేసారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సమ్ములాల్ (షిటీం ఇంచార్జి) సభ్యులు బి.స్వాతి, కే.బాలకృష్ణ, ఎండి.మీరాజ్, పాఠశాల ప్రిన్సిపాల్ వల్లూరిపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

## సోమ్లానాయక్‌ను పరామర్శించిన మాజీ మంత్రి దయాకర్‌రావు



**ప్రజాపక్షం/ తొర్రూరు :** మండలంలోని జీకెతండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బానోతు సోమ్లా తల్లి ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గ్రామానికి వెళ్లి సోమ్లానాయక్‌ను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సోమ్లానాయక్ తల్లి చంద్రమ్మ చిత్రపటానికి మాజీ మంత్రి దయాకర్‌రావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. చంద్రమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ మంత్రి దయాకర్‌రావు వెంట మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్, కాలునాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కె.అంకూష్, ముద్దం వీరారెడ్డి, పులి వెంకన్న, గ్రామ ఇన్‌చార్జ్ గుగులోతు రమేశ్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలి

### సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి లింగన్న

**ప్రజాపక్షం/ తొర్రూరు :** యాసంగి సీజన్‌కు వరి ధాన్యం, పత్తి, ఇతర పంటలకు బోనస్‌తో కూడిన గిట్టుబాటు ధర (ఎంఎస్‌పీ) చట్టబద్ధం చేయాలని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో లింగన్న మాట్లాడుతూ రైతులు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. వరి ధాన్యం, పత్తి పంటల




కు సరైన ధరలు, బోనస్‌లు, చట్టబద్ధమైన ఎంఎస్‌పీ లేకుంటే రైతుల జీవనాధారం ప్రమాదంలో పడుతుందన్నారు. ప్రభుత్వం ఈ డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని లేనిచో రైతులతో కలిసి ఉద్యమాలు చేపడుతామని అన్నారు. ఈ సమావేశంలో డివిజన్ నాయకులు తండా సురేశ్,ఎల్లన్న,యాకన్న,నాగన్న,తదితరులుపాల్గొన్నారు.

## స్టడీ మెటీరియల్ పంపిణీ

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రం లోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ పోషకులు, గోశాల నిర్మాణ, నిర్వహణ దాతలు జగిత్యాల వైద్య కళాశాల ప్రొఫసర్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ జన్మదినం సందర్భంగా ఆల్ ఇన్ వన్, మోడల్ పేపర్లను పదవ తరగతి విద్యార్థినిలకు శుక్రవారం అందజేశారు. మండల కేంద్రం లోని బీసీ బాలికల వసతి గృహంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, బాలికలవసతి గృహం మేట్రిన్ జి.మాధవి చేతుల మీదుగా రూ.5 వేల విలువైన స్టడీ మెటీరియల్ ను అందజేశారు. గత 20 సంవత్సరాలుగా ఆలయ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందజేస్తున్న ప్రొఫసర్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ జన్మదిన వేడుకలు విద్యార్థి నిల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కిష్టారెడ్డి రహదారిలో జంక్షన్ల అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

డబుల్ బెడ్ రూమ్ జంక్షన్లను ఒక కోటి 50 లక్షల రూపాయలతో అభివృద్ధి చేయనున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం రెవెన్యూ మున్సిపల్ ట్రాఫిక్ పోలీస్ అధికారులతో కలిసి కూడళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బీరంగూడ ,కిష్టారెడ్డి పేట రహదారి పరిధిలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా గత ప్రభుత్వ హాయంలో బీరం గూడ కిష్టారెడ్డి పేట రహదారి విస్తరణ కోసం 68 కోట్ల రూపాయల కేటాయించి 100 పిట్ల రహదారిగా విస్తరించడం జరిగిందని తెలిపారు. రహదారి పరిధిలోని నుండే మార్కెట్ గ్రీన్ పీల్డ్ జంక్షన్ పటేల్ గూడ, డబుల్ బెడ్ రూం, జంక్షన్ల అభివృద్ధికి ఒక కోటి 50 లక్షల రూపాయల నిదులు కేటాయించినట్లు తెలిపారు. గ్రీన్ పీల్డ్ జంక్షన్ లో శివాజీ విగ్రహం, పటేల్ గూడా డబుల్ బెడ్ రూమ్ జంక్షన్లలో మహాత్మ గాంధీ విగ్రహాలను సొంత నిధులతో ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహాగౌడ్, తహసీల్దార్ వెంకటేష్, మున్సిపల్ కమీషనర్, జ్యోతి రెడ్డి, ట్రాపిక్ సిఐ లాలూ నాయక్, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం డి. ఈ వెంకటరమణ, మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లు సాధించుకుందాం



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** బీసీ రిజర్వేషన్లు సాధించుకుందామని, ఎవరు అధైర్య పడొద్దని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దూడల సిద్దయ్య అన్నారు. జిల్లా కేంద్రంలో ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ వద్ద పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాయ మల్లేష్ ఆద్వర్యంలో బీసీ నాయకులు సమావేశం నిర్వహించగా వారు మాట్లాడుతూ బీసీలంతా ఒక్క తాటిపైకి వచ్చి పోరాటం చేయాలని, 42శాతం బీసీ రిజ్వేషన్లు వ్యతిరేకించే ఏ రాజకీయ పార్టీకైనా భవిష్యత్‌లో జరుగబోయే ఏ ఎన్నికలలోనైె తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అభిగౌడ్, మల్లేష్, రవీందర్, ప్రవీణ్, మధు, శ్రీనివాస్, రామచందర్, ప్రభాకర్, మల్లేశం, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు సిజెపై దాడి అంటే న్యాయవ్యవస్థ మీద దాడి చేయడమే



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి మీద దాడి చేయడం అంటే న్యాయవ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద ప్రజాస్వామ్య విలువల మీద దాడి చేయడమేనని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎన్ఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడిని ఖండిస్తూ ఎంఆర్‌పీఎస్, ఎంఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గద్దల కిషోర్ మాదిగ అధ్యక్షత వహించగా సునీల్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు సీజేపై దాడి చేయడం ఈ వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమని మండిపడ్డారు. వెంటనే దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్, రవీందర్, సోమరాజు, సుధాకర్, మహేష్, నాగరాజు, రవి, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో మేకపిల్లల మృతి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** కుక్కల దాడిలో మేక పిల్లలు మృతిచెందిన సంఘటన మండలంలో శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పొట్టి గుబ్బెడి తండాకు చెందిన బానోతు జయరామ్ మేకల పెంపకమే జీవన ఆధారంగా జీవిస్తున్నాడు. ఇంతలో దురదృష్టవశాత్తు తన మేకల దొడ్డి మీదికి మధ్యాహ్న సమయంలో కుక్కలు ఒక్కసారిగా మేకలపై దాడి చేసి 7 మేకల పిల్లలను చంపేసినట్లు స్థానికులు తెలిపారు. చనిపోయిన మేక పిల్లల విలువ సుమారు రూ. 50వేల వరకు ఉంటుందని తెలియజేశారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి వారి కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రజల వద్దకే తహసీల్దారు



**ప్రజాపక్షం/నెక్కొండ:** మండల తహసల్దారు కార్యాలయంలో శుక్రవారం సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉండటంతో వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని తను నిత్యం చేస్తున్న రిజిస్ట్రేషన్లు కొన్ని గంటలు వాయిదా వేసి కార్యాలయంలోని సందర్శకుల వద్దకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారానికి ప్రయత్నిస్తున్న తహసీల్దారు వేముల రాజ్‌కుమార్. దీంతో ప్రజలు తహసీల్దారు వ్యవహార శైలిని కొనియాడారు.

## శ్రీనివాస్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**ప్రజాపక్షం/జనగామ:** ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను ఆయన స్వగ్రామం సిద్దిపేట జిల్లా గంగాపురంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి విజయ్య గురువారం మృతి చెందగా శుక్రవారం పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. విజయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఎర్రోళ్ల శ్రీనివాస్, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి వెంట ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత లక్ష్మారెడ్డితో పాటు పలువురు ఉన్నారు.

## పని పుల్లు జీతాలు నిల్లు

**ప్రజాపక్షం/గూడూరు:** 24 గంటలు పని చేస్తున్న సిబ్బందికి పుల్లుగా పని ఉంది తప్ప సమయానికి మాత్రం జీతాలు మాత్రం నిల్ అని వైద్య సిబ్బంది గూడూరు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ముందు మౌన ప్రదర్శన చేపట్టారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల సరైన సమయానికి జీతాలు రాక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య విధాన పరిషత్ రెగ్యులర్ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు.ప్రతి నెల ట్రెజరర్ ద్వారా జీతాలు ఇవ్వాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో డాక్టర్ శ్రీనువాస్ హెడ్ స్టాఫ్ నర్సులు ఇంద్ర మంజుల నర్సులు అరుణ వనిత ఫార్మర్ సిస్టర్స్ శ్రీనువాస్ జూనియర్ అసిస్టెంట్ సయ్యద్ ఖాలీం తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేని బిఆర్ఎస్, బిజెపి పార్టీలు

**ప్రజాపక్షం/కాటారం:** తెలంగాణాలో బిసి రిజర్వేషన్లపై బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చిత్తశుద్ధి లేదని కాటారం మండల మాతఈఱ కోఆప్షన్ సభ్యుడు జావెద్ ఖాన్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు.కాంగ్రెస్‌పార్టీ బీసీ రిజర్వేషన్ల కోసం చిత్తశుద్దితో పని చేస్తుందని తెలిపారు. బిసి ఐక్యతకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని దీనిని దృష్టిలో పెట్టుకుని రిర్వేషన్లను ప్రకటించిందని కోర్టు స్టే విధించడంతో పలు పార్టీ సంబరాలు జరుపుకోవడం దురదృష్టకరమని తెలిపారు. తమిళనాడు రాష్ట్రంలో 69 శాతం రిజర్వేషన్లు అమలౌతుంటే తెలంగాణాలో 42 శాతానికి వ్యతిరేకత వ్యక్తంమవ్వడం సిగ్గుచేటని తెలిపారు.

## ప్రతీ ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలి

**ప్రజాపక్షం/రాయపర్తి:** ప్రతీ ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సీడీపీఓ డేబోరా అన్నారు. శుక్రవారం రాయపర్తిలోని రైతు వేదిక భవనంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించి సామూహిక శ్రీమంతాలు, అన్న ప్రాసన, అక్షరభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ.గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని తీసుకొని పోషకాహార లోపాన్ని నివారించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు మాధవి లత, విజయలక్ష్మి,అనిత, అంగన్‌వాడీ టీచర్లు కృష్ణవేణి, విజయరాణి, చంద్రకళ, శశిరేఖ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి



**ప్రజాపక్షం/తొర్రూరు:** బెస్ట్ అవైలబుల్ పథకంలో భాగంగా చదువుకునే విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్సీ విద్యార్థుల తల్లి దండ్రుల సంఘం నాయకులు ఈదురు ఐలయ్య కోరారు. డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో శుక్రవారం బెస్ట్ అవైలబుల్ విద్యార్థుల తల్లిదండ్రుల సంఘ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ పథకం కింద చదువుకుంటున్న ఎస్సీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లుగా బకాయిలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యార్థులకు విద్యను అందించేందుకు పాఠశాలల యాజమాన్యాలు ముందుకు రావడం లేదన్నారు. రెక్కాడితే డొక్కాడని దళిత కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వం చేయూతనందించకపోతే చదువు మధ్యలోనే ఆగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల బకాయిలను చెల్లించి ఎస్సీ విద్యార్థుల విద్యను సజావుగా సాగేలా చూడాలని లేని పక్షంలో ఆందోళనలను చేపడుతామని అన్నారు. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు ధర్మారపు వేణు, మాంకాళి సాయిమల్లు, దండంపెల్లి సైదులు, వేల్పుల ఐలయ్య, దూల వెంకన్న, యాకయ్య, వెంకన్న, నాగేశ రవి, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు 42 శాతం ఇచ్చాకే ఎన్నికలు

**ప్రజాపక్షం/గూడూరు:** కాంగ్రెస్ ప్రభుత్వం న్నికలలో బిసిలకు 42 శాతం రిపర్వేషన్ వర్తింప చేస్తామని ఇచ్చిన హామీ మేరకు కట్టుబడి ఉందని అది పోస్ అయితేనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామ గూడూరు మండల భ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో ముఖ్యకార్యకర్తల విస్తృత సమావేశం జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై కత్తి స్వామి నూనవత్ రమేష్ నాయక్ హజరై మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ పార్టీ బిసిలను మోసం చేసి ఎన్నికల్లో వారిని వాడుకోని వదిలేసారని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బిసిలకు 42 శాతం రిసర్వేషన్ ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని ఆమన అన్నారు. సూమారు సర్పంచులు పదవీకాలం ముగిసి ఈ ఫిబ్రవరి రెండు సంవత్సరాలు అవుతుందని ఆరు నెలల నుండి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల విషయంలో గవర్నర్ దగ్గరికి ఈ బిల్ పంపించడం జరిగిందని అన్నారు. ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కట్టుబడి ఉందని ఒకవేళ బిసిలను విస్మరించాలని ఆలోచన ప్రభుత్వానికి ఉంటే ఒకవైపు బిల్‌ను వ్యతిరేకిస్తూ హైకోర్టులో వాదనలు వినిపిస్తున్న ఎనిమిదో తేదీన స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిందని గుర్తు చేశారు. ఎట్టి పరిస్థితిలో బిసిలకు న్యాయం జరిగేంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లదని ఆయన అన్నారు. ఈసందర్భంగా పార్టీ నాయకులతో వచ్చే ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించేందుకు నాయకులు తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ కార్యాక్రమంలో మాదవపెద్ది అమరేందర్ రెడ్డి, ఎం డి యాకుబ్ పాష తదితరులు పాల్గెన్నారు.

## మెడికల్ సీటు సాధించిన విద్యార్థినికి సేవా తరుణి



**ప్రజాపక్షం/తొర్రూరు :** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి ఆధ్వర్యంలో మెడికల్ సీటు సాధించిన విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని పీడీజీ లయన్ డాక్టర్ కె.రాజేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చెర్లపాలెం గ్రామానికి చెందిన అతిక్ ఫాతిమా దందపతుల రెండవ కుమార్తె అతియ తండ్రి అతిక్ గుండెపోటుతో మృతి చెందాడు. పట్టుదలతో అతియ నీట్ 2025లో కాకతీయ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థినికి లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవిరెడ్డి ఆధ్వర్యంలో సేకరించిన రూ.45వేల100లను శుక్రవారం పీడీజీ లయన్ డాక్టర్ కె.రాజేందర్‌రెడ్డి, డిస్ట్రిక్ జీఎల్‌టీ కో ఆర్డినేటర్ లయన్ వేలూరు శారద, ఆర్ఎస్ దామెర సరేశ్‌ల సమక్షంలో నగదును అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఏడాది సేవా తరుణి సభ్యులు పేద మెరిట్ విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. విద్యార్థినికి తన వంతు ఆర్థిక సహాయం అందిస్తానని తెలిపారు. పేద విద్యార్థిని కుటుంబ పరిస్థితిని వివరించిన డాక్టర్ నాగవాణి, సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థినికి కృషి డ్రెస్సెస్ షాపు నిర్వాహకులు చక్రపాణి డ్రెస్సులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ కేబినేట్ మెంబర్ లయన్ డాక్టర్ ఎస్.నాగవాణి, లయన్ ఉమారెడ్డి, లయన్ సబిత, లయన్ నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో కొమ్మూరి అనుచరులు మృతి

**ప్రజాపక్షం/జనగామ :** జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అనుచరులు ఎండి అర్షద్ (42) శుక్రవారం గుండెపోటుతు మృతి చెందారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితో పాటు ఆయన కుమారుడు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. కొమ్మూరికి నమ్మిన బంటుగా ఉన్న ఎండి అర్షద్ అన్ని వ్యవహారాలు చూసేవారు. కార్యాలయంలో పనులు చక్కబెట్టేవారు. కాగా ఎండి హర్షద్ మృతి చెందడంతో కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరవి వచ్చి పరమార్శించారు. అర్షద్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. అర్షద్ కుమారుడు చిన్నపిల్లాడు కావడంతో ఆయనను ఆర్థిక ఆదుకుంటామని హామి ఇచ్చారు. హర్షద్‌ను పరమార్శించి ఆయనకు సంతాపం తెలిపిన వారిలో వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జిల్లా కార్యదర్శి గంగం నర్సింహ్మరెడ్డి, పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, చెంచారపు కరుణాకర్‌రెడ్డి, వేమళ్ల సత్యనారాయణరెడ్డి, ప్రవీన్, సొసల్ మీడియా ఇంఛార్జీ క్రాంతికుమార్ తదితరులు పాల్గొని పరమార్శించారు. హర్షద్ లేని లోటు తీర్చలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాలు, ఆఫీస్ పనుల్లో చురుగ్గా ఉండేవాడన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారుతెలియజేశారు.

## గీతా కార్మికులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

**ప్రజాపక్షం/గూడూరు:** కాంగ్రెస్ ప్రభుత్వం గీతా కార్మికులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కల్లుగీతా కార్మిక సంఘం మానుకోట జిల్లా అధ్యక్షుడు కార్యదర్శిలు అమ్మగాని వెంకన్న గౌని వెంకన్న అన్నారు.శుక్రవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో ఆరు వ మండల మహాసభ గౌడ సంఘం హాల్లో జరిగింది.ఈసభలో ముఖ్యఅతిథిలుగా హాజరై న అధ్యక్ష కర్యదర్శిలు ఎమ్మగాని వెంకన్న మాట్లాడుతూ గీతా కార్మికులకు రావలసిన సంక్షేమ పథకాను ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా నూతన కమిటిని ఎన్నుకోగా అధ్యక్షుడు వెంకట నర్సు పానుగంటి వీరన్న ఉపాధ్యక్షులుగా పూల్లూరి మల్లయ్య కార్యదర్శి గా మంజుల వీరస్వామి సహాయ కార్యదర్శిగా భూపతి కుమారస్వామి సభ్యులుగా గుడిసెల వెంకన్న గన్న వెంకన్న వడ్లకొండ యాకయ్య గోపగాని అశోక్ బొల్లికొండ మధు పానుగంటి అజయ్ తదితరులు ఎన్నికయ్యారు.

## ట్రాన్ ఫార్మర్లకు రక్షణ లేకుండా పోయిందా

**ప్రజాపక్షం / గోవిందరావుపేట :** మండల కేంద్రంలోని మచ్చాపూర్ గ్రామంలో తరచూ ఘటనలు దొంగలకు వచ్చేది గోరంత రైతుల కయ్యే ఖర్చు బోలెడంత వివరాల్లోకి వెళితే గోవిందరావుపేట మండలం లో మచ్చాపూర్ గ్రామం ఎస్సీ మాదిగ వర్గానికి చెందిన రైతు దరిపెల్లి సమ్మయ్య వ్యవసాయ క్షేత్రంలో ఉన్న 16రబల ట్రాన్సార్మం శుక్రవారం సుమారుగా తెల్లవారుజామున దొంగలు ఎత్తుకెళ్లడం జరిగింది అందులోని కాపర్ వైర్ అయిల్ దొంగలు ఎత్తుకెళ్లారు వ్యవసాయ క్షేత్రాల్లో విధ్వంసం సృష్టిస్తున్నారు ఫలితంగా ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ లేకుండా పోతుంది ఇటీవల కాలంలో ట్రాన్స్‌ఫార్మర్ల ధ్వంసం బాగా పెరిగి పోయింది ప్రధానంగా జాతీయ రహదారులతో పాటు రోడ్లకు పక్కనున్న నియంత్రికలే లక్ష్యంగా దుండగులు రెచ్చిపోతున్నారు కేవలం కాపర్ వైర్ కాయిల్స్ అయిల్స్ కోసం దొంగతనాలకు తెగబడుతున్నారు ఏ ట్రాన్స్‌ఫార్మర్లనూ వదలడం లేదు ఇకనైనా కరెంట్ అధికారులు సకాలంలో స్పందించి ఈ నిరుపేద రైతులకు న్యాయం చేయాలని

## బిసిలను నమ్మించి గొంతుకోసిన కాంగ్రెస్ ప్రభుత్వం



**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** బిసిలను నమ్మించి కాంగ్రెస్ ప్రభుత్వం గొంతుకోసిందని బిజెపి మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బిసిలను నమ్మించే ఉద్దేశ్యంతో కామారెడ్డిలో జరిగిన సభలో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ప్రజలను నట్టేట ముంచిందన్నారు. ప్రజలను మభ్యపెట్టాలని చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఇలాగే ఎన్నికలకు వెళ్తే కోర్టు స్టే ఇస్తుందని బీజేపి ప్రజాప్రతినిధులు ముందే హెచ్చరించారాన్నారు. కానీ కాంగ్రెస్ నాయకుల నాటకం నేడు బయటపడిందన్నారు. బిసిలను మోసం చేస్తే కాంగ్రెస్ నాయకులకు తప్పకుండా బుద్ధి చెప్తామన్నారు.

## రిజర్వేషన్ కల్పించడంలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలం

**ప్రజాపక్షం/గూడూరు;** బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి విఫలమయ్యాదని ఎందుకు నిరసనగా గూడూరు బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో చేశారు. ఈసందర్భంగా భారీగా వాహనాలు నిల్చుకోగా ఈకార్యక్రమానికి హాజరైన బీసి నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించి స్థానిక ఎన్నికలకు వెళ్తామని చెప్పి హైకోర్టులో ఎదురు దెబ్బతిన్న కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈకార్యక్రమంలో బీసి నాయకులు అరే వీరన్న మెరెడ్డి సురేందర్ దేవేందర్ చారి ఎండి రహిం నూకల ఉపేందర్ బత్తుల లక్ష్మణ్ పాపాని శ్రీనువాస్ మెరుగు మల్లయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

# వానరాలు కాదు 'వానరూప రాక్షసులు'

## ధూల్మిట్ట మండల కేంద్రంలో వృద్ధుడిపై కోతుల దాడి

## కోతుల బెడద నివారణకు అధికారులు చర్యలు చేపట్టాలి





**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** వానరాలు కాదు మునుషుల పాలిటి వానరూప రాక్షసులుగా మారాయి కోతులు. అసలే కోతులు అవి చేసే అల్లరి ఏ రేంజ్‌లో ఉంటుందో మనందరికీ తెలిసిందే ఒక్క కోతి చేసే అల్లరిని తట్టుకోవడమే గగనం అంటే మందందలు మందలుగా వచ్చి ప్రతిరోజు ఓవైపు పంటలపై మరోవైపు ఇండ్లపై దాడిచేస్తూ నానా బీభత్సం సృష్టిస్తున్నాయి. ధూల్మిట్ట మండల కేంద్రంలో కోతుల బెడద తీవ్రం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో ఏ వీధికి వెళ్లిన.. ఏ ఇంటి తలుపు తీసి ఉంచిన కోతులు ఇంట్లో దూరి నానా బీభత్సం సృష్టిస్తున్నాయి. తాజాగా ధూల్మిట్ట మండల కేంద్రంలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న తుషాలపురం మల్లయ్య (70) పై కోతుల గుంపు దాడిచేసి విచక్షణ రహితంగా గాయపరిచాయి. గాయపడిన వ్యక్తి అరుపులు కేకలు వేయడంతో గమనించిన స్థానిక చూట్టుపక్క వ్యక్తులు కర్రలతో కొట్టిన విడవకుండా దాడి చేశాయి. దింతో మరింత మంది పెద్దపెద్ద అరుపులతో కర్రలు, రాళ్లు విసరడంతో వ్యక్తిని వదిలి పారిపోయాయి. గ్రామంలో ఇప్పటి వరకు వందల సంఖ్యలో కోతుల దాడిలో గాయపడిన వ్యక్తులు కోతులు నివారణ కోసం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఉదయమో, సాయింత్రమో ఆటవిడుపుగా చిన్నారులు బయట తీరగలేని పరిస్థితుల్లో గ్రామం ఉందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వృద్దులు, మహిళలు, చిన్నారులు అన్న తేడా లేకుండా కోతులు దాడులకు పాల్పడుతున్నాయని, వీటితో ప్రజలకు తీవ్ర సమస్యగా మారింది. కోతుల బెడదపై అధికారులు తక్షన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గతంలో ఇంటికి వెయ్యి రూపాయల చొప్పున డబ్బులు వసూళ్లు చేసి కోతుల బెడద లేకుండా చేస్తామన్న అప్పటి ప్రజాప్రతినిధులు తూతు మంత్రంగా నిర్వహించి డబ్బులు దండుకున్నారని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోతుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రత్యేక బృందాల ద్వార శాస్వత నివారణకు చర్యలు చేపట్టాలని, గ్రామంలో ప్రధాన వీధుల్లో బోనులు ఉంచి కోతులను బంధించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



## మందపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట అర్బన్ మండలంలోని మందపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రంను శుక్రవారం ఎపిఎం క్రిష్టారెడ్డితో కలిసి మాజీ సర్పంచ్ కొమ్ము రాజయ్య ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొను టగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. దళారులను నమ్మి మోస పోవద్దని,ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరకే అమ్ముకొవాలని తెలిపారు. గ్రామంలో సెర్ప్,ఐకేపి ఆధ్వర్యంలో కొనుగోలు కేం ద్రాన్ని ఏర్పాటు చేశారు. రైతులు వరి ధాన్యాన్ని కల్లాలోనే ఆరబెట్టుకొని తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిసి ఆనంద్,పంచాయతీ కార్యదర్శి భవాని ,ఎఇఓ శ్రీనివాస్,విఓలు జ్యోతి,రాణి వివఓలు మమత,విజయ,రైతులు కొమురయ్య తదితరులు పాల్గోన్నారు.

## బిసిల మనోభావలతో చెలగాటమాడటం తగదు



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** బిసిసంక్షేమ సంఘం, బిసి కుల సంఘాలు,బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బిసి రిజర్వేషన్లు అడ్డుకుంటున్న బుట్టంగారి మాధవరెడ్డి దిష్టి బొమ్మను సిద్దిపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం దగ్దం చేశారు. ఈసందర్భంగా బిసి సంఘం నేతలు మాట్లాడుతూ బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అడ్డుకోవటం అన్నాయం అన్నారు. తాము తమ వాట మాత్రమే అడుగుతున్నామని. దీంతో మీకు వచ్చే నష్టం ఏంటన్నారు. దీంతో మీకు వచ్చే నష్టం ఏంట న్నారు. ఏన్నో సంవత్సరాలుగా వెనుకబాటుకు గురవుతున్న బిసిలకు సముచిత వాట దక్కితే దాన్ని అడ్డుకోవటం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం కూడ చట్ట బద్ధత కల్పించకుండ బిసిల మనోభావాలు చెలగాటమాడటం తగదన్నారు. బిసిలు రాష్ట్ర ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెపుతారన్నారు. బిసి ద్రోహి బిజెపి, పార్లమెంట్‌లో బిసి బిల్లును పెట్టకుండ అడ్డుకుంటున్నారన్నారు. బిజెపికి. బిసిల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిసి బిల్లును పార్లమెంటును 9వ షెడ్యుల్ లో పెట్టి చట్ట బద్ధత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. మాఈ మంత్రి హరీష్‌రావు బిసిలకు మద్దతు ప్రకటించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 13న సిద్దిపేట బంద్‌కు పిలుపు బిసిల 42 శాతం రిజర్వేషన్లను బిజెపి, కాంగ్రెస్‌లు అడ్డుకోవటాన్ని నిరసిస్తూ సిద్దిపేట బిసి సంక్షేమ సంఘం,బిసి కుల సంఘాల ఆధ్వర్యంలో సిద్దిపేట బందుకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిసి సంక్షేమసంఘం నేతలు సత్యనారాయణ గౌడ్,ముదిగొండ శ్రీనివాస్, ఆకుల ప్రశాంత్, ఎస్సీఎస్టీ జెఎసి చైర్మన్ బత్తుల చంద్రం, నవీన్‌గౌడ్, పర్శరాములు, నరేందర్,రాజేశ్, మహేశ్ .అరవింద్, వంశీ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలి

### ఎఎస్ఐ గాలయ్య

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు నియమ నిబంధనలు పాటించాలని ఏఎస్ఐ గాలయ్య సూచించారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని జాతీయ రహదారిపై శుక్రవారం వాహనదారులకు, రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ పాటు వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. రాంగ్రోట్లో ప్రయాణం చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడప రాదని పేర్కొన్నారు. సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని, మైనర్లకు వాహనాలను ఇవ్వరాదని ఇస్తే వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



## నర్సాపూర్ నియోజకవర్గానికి నీటి సరఫరా ప్రారంభించాలి

### ఆవుల రాజిరెడ్డి

**ప్రజాపక్షం/కొల్చారం:** నర్సాపూర్ నియోజకవర్గ నీటి సమస్యపై చర్యలు జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి వినతి పత్రం అందజేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో సింగూరు జలాలు విడుదల కావడంతో మంజీరా నది తీరంలో ఉన్న ప్రధాన పైప్‌లైన్ లీకేజీ కారణంగా మిషన్ భగీరథ ద్వారా నర్సాపూర్ నియోజకవర్గానికి తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజి రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి ని హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి గోదావరి జలాలను కోమటిబండ ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా శివ్వంపేట సంప్‌కు మళ్లించి, నియోజకవర్గానికి తక్షణమే నీటి సరఫరా ప్రారంభించాలని మంత్రివర్యులను కోరారు. మంత్రివర్యులు వెంటనే స్పందించి, మూడు నుండి నాలుగు రోజుల్లో నీటిని విడుదల చేసేందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని ఇంజనీర్ఇన్‌చీఫ్ కృపాకర్ రెడ్డికి ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్ణయంతో నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు పెద్ద ఊరట నిచ్చే అవకాశం ఉందని ఆవుల రాజి రెడ్డి తెలిపారు.



## ఆయిల్ పామ్ పంట పరిశీలన

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మండల పరిధిలోని తుజ్జాల్పూర్ గ్రామ శివారులో పోతరాజు ప్రసాద్ రావు అనే రైతు అతని పంట పొలంలో 4, 20 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటడం జరిగింది. అయితే ఈ పంటను శుక్రవారం నర్సాపూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు సంధ్యారాణి సందర్శించి పరిశీలించారు. ప్రభుత్వం సబ్సిడీ రూపంలో 200 రూపాయలు ఉన్న మొక్కకు సబ్సిడీపై 20 రూపాయలకు అందజేయడం జరుగుతుందన్నారు. డ్రిప్ సబ్సిడీ ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 జనరల్ రైతులకు 90 శాతం రాయితీపై ప్రభుత్వం ఇస్తుందన్నారు. లీవ్ ఫామ్ రిసోర్సెస్ కంపెనీ టెక్నికల్ పర్సన్ అజయ్, వ్యవసాయ విస్తరణ అధికారి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## పాక్సో చట్టం కింద కేసు నమోదు

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మైనర్ బాలిక ప్రేమించమని వేదిస్తున్న ఓ యువకునిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు జగదేవ్‌పూర్ ఎస్ఐ జె.కృష్ణారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని అలిరాజీపేట గ్రామానికి చెందిన మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన యువకుడు గత కొన్ని రోజుల నుండి వెంటపడి వేధిస్తున్నాడని ఆ బాలిక తల్లి శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## మల్లికార్జున స్వామి క్షేత్రంలో భక్తి శ్రద్ధలతో రాహుకాలపూజ



**ప్రజాపక్షం/కొండపాక:** కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో శుక్రవారం రాహుకాల భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.నిర్వాహుకాలు చెప్పెల హరానాథశర్మ ఆధ్వర్యంలో విజయ దుర్గా మాతకు విశేష పంచామృత ఫలరస అభిషేకం నిర్వహించి పట్టువస్త్రాలతో అలంకరించారు.సంతాన మల్లికార్జున స్వామి వారి అభిషేకం జరిగింది.మహా సంకల్పంతో రాహుకాల పూజ నవగ్రహ, దిక్పాలక, అష్టనాగ పూజ క్షేత్ర నిర్వహించారు.అనంతరం సుబ్రహ్మణ్య స్వామి అభిషేకం పల్లకి సేవ తదితర కార్యక్రమాలు జరిగాయి.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పూజలు చేశారు.

## మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా మంజుల



**ప్రజాపక్షం/కొండపాక:** మహిళ కాంగ్రెస్ కొండపాక మండల అధ్యక్షురాలిగా సిరిసినగండ్ల గ్రామానికి చెందిన సీనియర్ నాయకురాలు బండమీద మంజుల తిరుపతి నియమిస్తూ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ నియమాక పత్రం శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ , మంత్రులు వివేక్ వెంకట్‌స్వామి, పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజానర్సింహా, దుద్దిల్లా శ్రీధర్ బాబు, పార్టీ సీనియర్ నాయకులు మైనం పల్లి హనుమంత్ రావులకు ధన్యవాదాలు తెలిపారు.

## మృతుల కుటుంబ సభ్యులకు పల్లా పరామర్శ

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** ధూల్మిట్ట మండల కేంద్రంలో రిటైర్డు ఉపాధ్యాయులు, తెలంగాణ ఉద్యమకారుడు, టీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు దుబ్బుడు పాపిరెడ్డి గురువారం మృతి చెందారు. కాగ శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. విషయం తెలుసుకున్న జనగామ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి, పాపిరెడ్డి చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఇదే గ్రామంలోని బిఆర్ఎస్ కార్యకర్త తాళ్ల పల్లి కనుకయ్య తండ్రి తాళ్లపల్లి రామస్వామి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి తెలిపారు. ఆ కుటుంబానికి భరోసా ఇచ్చి ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ దుబ్బుడు దీపికవేణుగోపాల్ రెడ్డి, ధూల్మిట్ట గ్రామశాఖ అధ్యక్షులు స్వర్గం లక్ష్మయ్య, చేర్యాల రైతు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణ, మండల నాయకులు రావుల అజయ్‌తో పాటుగా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కష్టపడి చదివితేనే.. ఉన్నత శిఖరాలకు

### సిఐ వెంకటరాజగౌడ్ సూచన




**ప్రజాపక్షం/నిజాంపేట్ :** విద్యార్థులు కష్టపడి చదివితే.. ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రాజ గౌడ్ అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. నిజాంపేట, నస్కల్, రాంపూర్, గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతూనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆయన పేర్కొన్నారు. విద్యార్థికి చదువు ఎంత ముఖ్యమో.. క్రీడలు కూడా అంతే ముఖ్యమని క్రీడల ద్వారా మానసికంగా శారీకంగా దృఢంగా ఉంటామని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సంఘని యాదగిరి, ఎస్సై రాజేష్, కమిటీ సభ్యులు జీడి తిరుపతి, జిపి స్వామి, గుడ్లశ్రీకాంత్, శెనగపల్లి తిరుపతి, బట్ట మహేష్, చికోడు వెంకటేశం, నాయిని వెంకటేశం, బజార్ తిరుమల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కచెరువులో.. గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలో గల మల్కచెరువులు శుక్రవారం సాయంత్రం గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైందని స్థానిక ఎస్సై రాజేష్ తెలిపారు. మృతుడు చామన చాయ రంగులో ఉండి, నీలిరంగు ప్యాంట్, నలుపు రంగు డ్రాయర్, ఎడమ చేతి పై సూర్యుడు బొమ్మని పోలిన పచ్చబొట్టు కలిగి ఉన్నాడన్నారు. ఎవరైనా ఈ వ్యక్తిని గుర్తించినట్లయితే నిజాంపేట 8712657979, రామాయంపేట 8712657933 లను సంప్రదించాలన్నారు.

## మిషన్ భగీరథ నీటి పరఫరా తాత్కాలికంగా నిలిపివేత

**ప్రజాఫక్షం/ సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా పరిధిలోని మునిపల్లి ,,కోహిర్, ఝరా సంఘం,జహీరాబాద్, మొగుడంపల్లి, కంది, సదాశివపేట ,కొండాపూర్, తెల్లాపూర్, మున్సిపాలిటీ పటాన్‌చెరు మండలాల ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే రక్షిత మంచి నీటిని మరమ్మత్తుల కారణంగా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు మిషన్ భగీరథ ఈఈ విజయలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగూరు ఆనకట్ట వద్ద ఉన్న బూసరెడ్డిపల్లి 100 ఎంఎల్డీ నీటి శుద్ధి కర్మాగారంలో అత్యవసర మరమ్మతు పనులు జరుగుతున్నందున శనివారం ( 11 అక్టోబర్ ) మధ్యాహ్నం 12 గంటల నుండి ఆదివారం (12 అక్టోబర్) సాయంత్రం 8 గంటల వరకు రెండు రోజులపాటు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా నిలివేయనున్నట్లు తెలిపారు. అందువల్లన సంబందిత మండలాల ప్రజలందరూ వారి అవసరాలకు సరపడా నీటిని ముందుగానే నిల్వ చేసుకోవాలన్నారు. ఆయా మండలాల ప్రజలు మిషన్ భగీరథ సిబ్బందికి సహకరించవలసిందిగా మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈఈ విజయలక్ష్మి విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం




**ప్రజాఫక్షం/ సంగారెడ్డి :** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జీ ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంగారెడ్డి చైర్మన్ జి. భవాని చంద్ర ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జీ బి. సౌజన్య ,సబిత విబిన్న ప్రతిభావంతుల పాఠశాల సంగారెడ్డి లో న్యాయ అవగాహన శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి విద్యార్థులకు ,ఉపాద్యాయులకు మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యత ,మానసిక ఓత్తిడి నియంత్రణ పద్ధతులు ,సానుకూల దృక్పథం, చట్టపరమైన రక్షణల గురించి వివరించారు. మానసిక ఆరోగ్యం ప్రతి మనిషి సమగ్ర అభివృద్ధికి పునాది అని ముఖ్యంగా విద్యార్థులో ఒత్తిడి నిర్వహణ ఆత్మవిశ్వాసం ,పెంపుదల ,సహనం, వంటి అంశాలు అత్యంత అవసరమని సూచించారు. మానిసిక ఆరోగ్యం, శరీర ఆరోగ్యంతో సమానంగా ముఖ్యమైనది అని హితువు పలికారు. ఆత్మహత్య నిరోద కచట్టాలు ,మానసిక సమస్యలపై ప్రభుత్వ సహాయక హెల్ప్ లైన్‌లు ,అవగాహన కేంద్రాల గురించి కూడా వివరించారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మానసిక ఆరోగ్యంపై చైతన్యం పెంచడంలో ,సమాజంలో సానుకూల ఆలోచనల పునరుద్ధరణలో ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు,జిల్లా న్యాయ సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## 29వ ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్‌జిఎఫ్ కరాటే పోటీలు




**పజాఫక్షం/ సదాశివపేట :** సధాశివపేట విజ్ఞాన మోడల్ పాఠశాలలో ఉమ్మడి మెదక్ జిల్లా అండర్ 17 విభాగంలో కరాటే పోటీలు నిర్వహించడం జరిగింది. ఎస్‌జి ఎఫ్ సెక్రటరీ శ్రీనివాస్ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది.పోటీలకు నిర్వాహకులుగా పిడి సతీష్ గౌడ్ నిర్వహించగా ఈ పోటీలకు అబ్జర్వ్‌లు గా పీడీ లు రాజశేఖర్ అమృత చందర్ ప్ర శాంత్ గౌడ్ నిర్వహించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలను నుండి సుమారు 250 మంది బాలబాలికలు, కరాటే పోటీలలో పాల్గొనడం జరిగింది. ఈ పోటీలకు రిపరల్ గా ఇంటర్నేషనల్ రెఫర్ సి. చందర్ మోహన్ సంగారెడ్డి, కె. శంకర్, గౌడ్ భాగ్యరాజ్ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో మొదటి స్థానం సాధించిన విద్యార్థిని విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా నుండి 24 మంది పాల్గొనడం జరుగుతుంది.

## రాష్ట్ర పరిధిలో ఉంటే మెరుగైన పరిహారం

### టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి

**పజాఫక్షం/ సంగారెడ్డి :** జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఇండ్ల స్థలాలు కోల్పోతున్న కంది గ్రామస్తులకు మానవతా దృక్పథంతో న్యాయం చేయాలని టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం జాతీయ రహదారి విస్తరణలో ఇండ్లు స్థలాలు కోల్పోతున్న కంది గ్రామస్థుల వద్దకు నేషనల్ హైవే అధికారులను జగ్గారెడ్డి తీసుకువెళ్లారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వందల సంవత్సరాలుగా కంది గ్రామంలో జాతీయ రహదారికి ఇరువైపుల ఇండ్లు ,స్థలాలలో వారు పోజిషన్లో ఉన్నారని అన్నారు. 1956 లో ల్యాండ్ యాక్ట్ వచ్చిందని అంతకు ముందే అక్కడ గ్రామస్థులు పోజిషన్లో ఉన్నారని అన్నారు. కాబట్టి వారికి మెరుగైన నష్టపరిహారం అందించి మానవతాదృక్పథంతో ఆదుకోవాలని అధికారులను కలెక్టర్ ను కోరారు. ఈ అంశం కేంద్రం ఆధీనంలో ఉందని అదే రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంటే ముఖ్యమంత్రి దగ్గర కూర్చొని ఒక మంచి మెరుగైన పరిహారాన్ని ఇప్పించే వాడినని అన్నారు. ఇప్పటికైనా నష్టపోతున్న వారికి మెరుగైన నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలని జగ్గారెడ్డి కోరారు.



## మంచినీటి సమస్య తీర్చాలని మంత్రికి, ఆవుల రాజిరెడ్డి వినతి

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ నియోజకవర్గంలోని ప్రజల మంచినీటి సమస్యను తీర్చాలని కోరుతూ శుక్రవారం హైదరాబాద్ లో కార్మిక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామికి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో సింగూరు జలాలు విడుదల కావడంతో మంజీరా నది తీరంలో ఉన్న మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ కారణంగా నర్సాపూర్ నియోజకవర్గానికి త్రాగునీటి సమస్య లో అంతరాయం ఏర్పడిందని మంత్రికి వివరించినట్లు ఆయన తెలిపారు. గోదావరి జలాలను కోమటి బండ ప్రత్యేక పైపులైన్ ద్వారా శివంపేట సంపుకు మళ్లించి, అక్కడ నుంచి నియోజకవర్గంలోని ప్రజలకు నీటి సరఫరా చేసి ఇబ్బందులు తొలగించాలని తెలిపారు. ఇందుకు వెంటనే స్పందించిన మంత్రి వివేక్ వెంకటస్వామి మూడు, నాలుగు రోజుల్లో నర్సాపూర్ నియోజకవర్గానికి గోదావరి జలాలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీర్ ఇన్ చీఫ్ కృపాకర్ రెడ్డికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల నీటి ఇబ్బందులు తొలగనున్నాయని ఆవుల రాజు రెడ్డి తెలిపారు. సమస్యను వివరించిన వెంటనే స్పందించి గోదావరి జలాలను నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు అందించి నీటి సమస్య తీర్చాలని అధికారులను ఆదేశించినందున, మంత్రి వివేక్ వెంకటస్వామికి నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రాజిరెడ్డి తెలిపారు.

## భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### సిబ్బందిసమయపాలన పాటించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ నగేష్. పిలుపు




**ప్రజాపక్షం/నిజాంపేట్:** భూభారతి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ అన్నారు. నిజాంపేట మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్నటువంటి భూ భారతి దరఖాస్తులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తాహాసిల్దార్ కు సూచించడం జరిగిందన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, దరఖాస్తుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఈ ఈకార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తాహాసిల్దార్ రమ్యశ్రీ, ఆర్‌ఐలు ఇమద్, ప్రీతి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్‌లో అద్భుత ప్రతిభ ప్రదర్శించినవిద్యార్థులు

**ప్రజాఫక్షం/ మునిపల్లి :** పోతిరెడ్డి పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 69వ యస్.జి. ఎఫ్ జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలో తెలగాణ ఆధర్శ పాఠశాల ,జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు కఠిన శ్రమతో అద్బుత ప్రతిభ పదర్శించి పాఠశాల గౌరవాన్ని పెంచారు. వీరిలో అభినయ్ అండర్ 17 విభాగంలో 55 కిలోల వెయిట్ లిఫ్టింగ్‌లో మొదటి స్థానం సాధించగా , వినయ్ 52 కిలోల వెయిట్ లిఫ్టింగ్‌లో ద్వితీయ స్థానం వంశీ 45 కిలోల , వెయిట్ లిఫ్టింగ్ లో ద్వితీయ స్థానం సాదించారు. ఈ విజయానికి శిక్షణ ఇచ్చి విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రొత్సహించిన ఉపాద్యాయురాలు పిడి స్వాతిని ,పాఠశాల ,కళాశాల ప్రిన్సిపల్ డా. కె. మల్లిక లు అభినందించారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపల్ పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు ప్రశంసించి అభినందించారు.

# మానసిక ఒత్తిడికి గురికాకుండా లక్ష్యం వైపు పయనించాలి

హన్మకొండ జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య

**ప్రజాపక్షం/ఆత్మకూరు:** మానసిక ఒత్తిడికి గురికాకుండా లక్ష్యం వైపు పయనించాలని హన్మకొండ జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య అన్నారు. శుక్రవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు సెయింట్ థెరిసా పాఠశాలలో హన్మకొండ జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ఒక లక్ష్యం వైపు పయనించాలని, చదువు మీద శ్రద్ధ పెట్టడంతో పాటు మానసిక ఉల్లాసమైన ఆటలు, పాటలపై కూడా శ్రద్ధ పెట్టాలన్నారు. ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధన దిశగా కృషి చేయాలన్నారు. మానసిక ఆరోగ్య సమస్యలు చెప్పుకోడానికి వెనుకాడకూడదన్నారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్యుడు డాక్టర్ కూచనపల్లి ప్రహసిత్ మాట్లాడుతూ.. సమస్యల పట్ల ఓపెన్ మైండ్ సెట్ కలిగి ఉండాలన్నారు. నిద్రలేమి, చదువు పట్ల టెన్షన్, ఆహారపు విధానాల్లో మార్పులు, నింతరం విచారం వంటి వాటితో మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. ఒత్తిడికి లోను కాకుండా లక్ష్యం వైపు ముందుకు వెళ్లాలన్నారు. ఆత్మహత్య ఆలోచన అనిపించిన 14416 టెలీ మానస్‌కు కాల్ చేసి మీ సమస్యల్ని పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి అహ్మద్, ఆత్మకూరు మెడికల్ ఆఫీసర్ స్పందన, పాఠశాల హెడ్ మిస్ట్రెస్ సిస్టర్ జాయిస్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జునేడి, హెల్త్ సూపర్‌వైజర్లు సంపత్, శ్రీనివాస్, సోషల్ వర్కర్ నరేశ్, ఏఎన్ఎం సునీత, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.




## నరకాసుర వధ ఉత్సవాలను విజయవంతం చేయాలి

**మన తెలంగాణ/వరంగల్ కార్పొరేషన్:** నరకాసుర వధను తిలకించిన తరువాతనే నోములు, దీపావళి పండుగ జరుపుకుంటే పుణ్యప్రదమని వేద బ్రాహ్మణులు తెలియచేసినందున ఈనెల 19న జరిగే నరకాసుర ఉత్సవాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించాలని 40వ డివిజన్ కార్పొరేటర్, నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి అన్నారు. శుక్రవారం ఉర్సు ప్రతాప్‌నగర్‌లో నరకాసుర వధ ఉత్సవం కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడుతూ ఉర్సుగుట్ట ప్రాంగణంలో 58 అడుగుల ఎత్తుతో ఏర్పాటుచేసిన నరకాసుర ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా పేల్చడం జరుగుతుందన్నా రు. నరకాసుర వధ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవి, కోశాధికారి మరుపల్ల గౌతమ్, ఉపాధ్యక్షుడు దూడె బాలకొమురెల్లి, సహాయ కార్యదర్శి శెట్టి మోహన్, కార్యనిర్వాహక కార్యదర్శులు అన్న కుమారస్వామి, టంటం నర్సింహ, కాటం సతీష్ ఉన్నారు.

## ప్రతీ ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలి

**ప్రజాపక్షం/రాయపర్తి:** ప్రతీ ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సీడీపీఓ డేబోరా అన్నారు.ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని తీసుకొని పోషకాహార లోపాన్ని నివారించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు మాధవి లత, విజయలక్ష్మి, చంద్రకళ, లలిత, బ్లాక్ కోఆర్డినేటర్ అనిత, అంగన్‌వాడీ టీచర్లు కృష్ణవేణి, విజయరాణి, చంద్రకళ, శశిరేఖ, కవిత పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి వెంకన్నను దర్శించుకున్న శ్రీనివాస్

**ప్రజాపక్షం/పాలకుర్తి:** నియోజకవర్గంలో అత్యధిక స్థానాలు బీఆర్ఎస్ పార్టీ గెలవాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నాయకత్వంలో మరోసారి పార్టీ సత్తాచాటాలని మండలంలోని పెద్దతండా కె గ్రామానికి చెందిన దయాకర్‌రావు అభిమాని లావుడియా శ్రీనివాస్ శుక్రవారం తిరుమల తిరుపతి వెంకన్నను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో దయన్న మళ్లీ పాలకుర్తి నుండి గెలవాలని ఆకాంక్షతో తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వర స్వామివారికి మోకాళ్లతో ప్రత్యేక మొక్కులు చెల్లించానన్నారు. దయన్నపై ఉన్న అభిమానాన్ని చాటానన్నారు. ఆయన గెలిస్తే మళ్లీ తిరుపతికి వెళ్తానన్నారు.

# ఎస్ఆర్‌మయులో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** మండలంలోని అనంతసాగర్ గ్రామ శివారులో ఉన్న ఎస్ఆర్ యూనివర్సిటీలో నూతనంగా చేరిన విద్యార్థులను ఆత్మీయంగా స్వాగతిస్తూ స్వాగతం 25 పేరుతో ఫ్రెషర్స్ పార్టీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ మహేష్, రిజిస్ట్రార్ డాక్టర్ వెంకటరమణారెడ్డి, విద్యార్థి సంక్షేమ డీన్ డాక్టర్ ఏవీవీ సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్లు, విద్యార్థి సంగ ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమై టీమ్ నాట్య శక్తి నిర్వహించిన సాం ప్రదాతయ స్వాగత నృత్యం పేక్షకులకు ఆకట్టుకుంది. డాక్టర్ మహేష్ మాట్లాడుతూ.. ఎస్ఆర్‌యూ దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా ఎదుగుతుందన్నారు. డాక్టర్ ఏవీవీ సుధాకర్ విద్యార్థులు యూనివర్సిటీలోని క్లబ్‌లు స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ ద్వారా తమ వ్యక్తిత్వాభివృద్ధికి ప్రయత్నించాలన్నారు. విద్యార్థుల డాన్స్, మ్యూజిక్, ఫ్యాషన్ షో, సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆటకుట్టున్నాయి.టాలివుడ్ ప్లేబ్యా సింగర్ దమిని భట్ల, గాయకుడు అర్జున్ విజయ్ అందించి ప్రత్యక్ష సంగీత ప్రదర్శన ప్రత్యేక శోభ తెచ్చింది. కర్ణం వీధి సినిమా బృందం ప్రచార కార్యక్రమంలో హాజరై విద్యార్థులు మాట్లాడారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**ప్రజాపక్షం/సంగెం:** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎంఈఓ రాము అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్యక్షతన జిల్లా విద్యా శాఖ సాధికారత కేంద్రం, నాశముక్త భారత అభియాన్ ఆధ్వర్యంలో నషాముక్త్ భారత అభియాన్ 5వ వార్షికోత్సవ వేడుకలు, అంతర్జాతీయ బాలిక దినోత్సవం సంగెంలోని కేజీబీవీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా విద్యా శాఖ నుంచి ఫ్లోరెన్స్, ఎంఈఓ రాము, వైద్య శాఖ నుంచి డిప్యూటీ డెమో అనిల్‌కుమార్, డాక్టర్ రాకేష్, పోలీసు శాఖ నుంచి ఎస్సై వంశీకృష్ణ పాల్గొన్నారు. ఫ్లోరెన్స్ మాట్లాడుతూ.. విద్యార్థులు భవిష్యత్‌లో బయట సమాజంలో ఎన్నో రకాల సమస్యలు ఎదుర్కోవల్సి ఉంటుంది. మాదక ద్రవాలు వినియోగం లాంటి సమాచారం తెలిస్తే వెంటనే 1908కు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రస్తుత సమాజంలో యువత అనేక రకాలైన మత్తు పదార్థాలను ఉపయోగిస్తూ వారి భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారన్నారు. మత్తు పదార్థాల వినియోగం సమాచారం తెలిసినట్లయితే 1908, 14446కు సమాచారం అందించాలన్నారు. నేటి కార్యక్రమాన్ని ఉద్దేశించి నాటక ప్రదర్శన, నృత్యాలు, ఉపన్యాసాలు, పాటలు పాడారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.



# మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకే

**ప్రజాపక్షం / వేలేరు :**వేలేరు మండలంలోని వివిధ రకాల వా హనదారులు తమ వాహనాలకు సంబంధించిన ధృవపత్రాలను కలిగి ఉండడమేకాకుండా ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకే వెల్లాల్సి ఉంటుందని వేలేరు ఎస్సై ఎ సురేష్ అన్నారు.శుక్రవారం వేలేరు మండలకేంద్రంలో వాహనాల తనిఖీలో బాగంగా వాహనాలు తనిఖీచేస్తూ మద్యం సేవించారా అని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేశారు ఈసంధర్భంగా మండలంలో ఎవ్వరైనా వాహనదారులు తమకు సంబందించిన వాహనాల ధృవీకరణ పత్రాలు కలిగిఉండాలని మైనర్‌లకు వాహనాలు ఇవ్వడం ద్వారా రాష్‌గా డ్రైవింగ్ చేయడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి కనుక మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని అలాంటి వారు పోలీసులకు చిక్కితే మైనర్లతోపాటు తల్లదండ్రులకు కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఆర్యవైశ్య సంఘం ఆర్థిక లావాదేవీలు అన్ని సక్రమమే

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ఆర్యవైశ్య సంఘం పట్టణ వరంగల్‌పై కొంత మంది వ్యక్తులు అసత్య మాటలు చెపుతూ ఫైనాన్స్ కార్పోరేషన్లు, ఆర్యవైశ్య సంఘం కిరాయిల మీద పుకార్లు పుట్టిస్తున్నారు. ఫైనాన్స్ కార్పోరేషన్ ఆర్థిక లావాదేవీలు అన్ని సక్రమంగా నడుస్తున్నాయని కన్వీనర్ దాచేపల్లి సీతారాం అన్నారు. శుక్రవారం ఆర్యవైశ్య భవన్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత 13 ఏళ్ల నుంచి గుండ ప్రకాష్‌రావు కిరాయిలు, ఆర్థిక లావాదేవీలు అన్ని వారే చూసుకున్నారని ఇందులో ఉండే కార్యవర్గ సభ్యులకు ఎవరికీ కిరాయిల గురించి ఏ రోజు తెలియచేయలేదన్నారు.



## గురుకులానికి చేరిన చిన్నారి 'మాలి'

**పజాఫక్షం/ సంగారెడ్డి :** మద్యానికి బానిసై కూతురును తండ్రి వదిలేయడంతో జిల్లా అధికారులు స్పందించారు. గత వారం రోజుల క్రితం జరిగింది. శుక్రవారం బాలిక శిశు అభివృద్ధి అధికారులు ,చైల్డ్ ప్రొటెక్షన్ అదికారులు కలసి కంది మండలంలోని కొయ్య గుండు తాండాల్లో మాలి ఉంటున్న అధికారులు ఆమె అంగీకారంతో అదే మండలంలోని కాశీపూర్ కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలకు తీసుకువచ్చారు. అక్కడే ఆమెకి 6వ తరగతిలో ఆడ్మిషన్ ఇప్పించారు. అలాగే చిన్నారికి అవసరమైన విద్యా సామాగ్రి ని కూడా వారు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాలీ బాయిని పలకరించగా మొదటగా తాను డిగ్రీ చేయాలని ఉందని చెప్పింది. తరువాత డాక్టర్ గా సేవలందిస్తానని చెప్పింది. మొత్తంగా ఇప్పటి వరకు ఎన్నో కష్టాలు అనుభవించిన మాలి ఇకపై కస్తూర్బా గాంధీ పాఠశాలలో తోటి విద్యార్థులతో కలసి అక్కడే ఉంటూ చదువు కుంటూ గతాన్ని మరచి మంచి జీవితంవైపు పయనించాలని కూడా ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ జేసీ డీఓ మాదవి,జిల్లా సమగ్ర శిశు సంరక్షణ అదికారులు శ్రవణ్ గౌడ్, మండల విద్యాధికారి జోగప్ప, రిటైర్డ్ ఎఈఓ అంజయ్య, కెజివిబి ప్రత్యేక అధికారి మీరాబాయి, ఇతర సిబ్బంది ఉన్నారు.

## దామోదర్ రాజనర్సింహను కలిసిన బెస్ట్ అవైలబుల్ స్కీమ్ విద్యార్థులు



**పజాఫక్షం/ సంగారెడ్డి :** సంగారెడ్డిలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ను బెస్ట్ అవైలబుల్ స్కీమ ద్వారా చదువుతున్న విద్యార్థులు పీజులు గత 34 సంవత్సరాల నుండి గత ప్రస్తుత ప్రభుత్వాలు పీజులు చెల్లించినందున స్కూల్ లకు రావద్దని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు తెలపడంతో విద్యార్థులు ఇంటి వద్దనే ఉంటున్నారు. సుమారు 200 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిందిగా ఆలిండియా అంబెద్కర్ యువజన సంఘం జిల్లా అద్యక్షులు, డివిఎంసి మెంబర్ పెంబల్ల దుర్గాప్రసాద్ తెలుపగా మంత్రి స్పందిస్తూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో బుడగ జంగం, రాష్ట్ర అద్యక్షులు అనంతయ్య, డాక్టర్ గిర్రాజ్ , లింగ దాస్ శ్రీశైలం , పాల్గొన్నారు.

## ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సన్మానం

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్‌లో మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో డాక్టర్ పద్మజకు ఘనంగా సన్మానించారు. ఇండో ఆసియన్ అలంటూరి డిస్టిబ్యూషన్ ఫ్యాకల్టీ అవార్డు 2025ను డాక్టర్ పద్మజ, సహాయ ఆచార్యులు, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగం కేయూకు ప్రధానం చేశారు. యూనివర్సిటీ మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిక్షాలు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. డాక్టర్ పద్మజ 27 ఏళ్ల నుంచి కంప్యూటర్ సైన్స్ ఆచార్యులుగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం 15 ఏళ్ల నుంచి యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కొత్తగూడెంలో పనిచేస్తూ ఎంతో మంది ఇంజినీరింగ్ విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేశారు. 2022లో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. 13 జాతీయ, అంతర్జాతీయ పరిశోధన పత్రాలు అందుకున్నారు.

## హాజీపూర్ మండలంలో నేడు కరెంట్ కోత

**ప్రజాపక్షం/హాజీపూర్:** హాజీపూర్ మండల పరిధిలోని 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తులు నిర్వహిస్తున్న కారణంగా శనివారం రోజున విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉం టుందని అధికారులు తెలిపారు. మరమ్మత్తుల వల్ల ఉదయం 10:00 గంటల నుండి 12 గంటల 30 నిమిషాల వరకు హాజీపూ ర్, టి కన్నపల్లి, దొనబండ, పెద్దంపేట్, బుద్ధిపల్లి, కొండాపూర్, కర్ణమామిడి, పడతనపల్లి, కొండపల్లి, రాంపూర్, ధర్మారం గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, ఈ సమయంలో వినియోగదారులు సహకరించాలని అధికారులు కోరారు.

# బిసి రిజర్వేషన్లకు అగ్రకులాలే అడ్డం



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుకు అగ్రకులాలే అడ్డు పడుతున్నాయని బీసీ సంక్షేమ సంఘం తీవ్ర స్థాయిలో ఆరోపించింది.రాష్ట్ర గవర్నర్ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తూ,అడ్డు పడుతున్న వారికి సహకరిస్తున్న బీసీ నాయకులు వెంటనే తమ పదవులను వదులుకోవాలని సంఘం డిమాండ్ చేసింది.శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ నివాసంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సమావేశానికి బీజేపీ,కాంగ్రెస్,టీడీపీ,బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు హాజరయ్యారు.గవర్నర్,అగ్రకులాల పాత్ర బీసీ రిజర్వేషన్ల పైలుకు గవర్నర్ ఆమోదముద్ర పడకపోవడం వెనుక అగ్రకులాల కనుసన్నలు ఉన్నాయని బీసీ సంక్షేమ సంఘం నేతలు ఆరోపించారు.గవర్నర్ ఆమోదం ఆలస్యం చేయడం,9వ షెడ్యూల్ లో రాజ్యాంగ రక్షణ కల్పించకుండా అడ్డుకుంటున్నది కూడా వారేనని సుస్పష్టం చేశారు.

**ఉద్యమంలో భాగం కావాలి పదవుల త్యాగానికి పిలుపు..**

ప్రభుత్వంతో దోస్తీ కొనసాగిస్తూ,ఆ ప్రభుత్వం ఇచ్చిన పదవులను అనుభవిస్తూ..సాటి బీసీ బిడ్డలను రోడ్ల మీదకు వచ్చి ఉద్యమించమని పిలుపునివ్వడం సమంజసం కాదని బీసీ సంక్షేమ సంఘం నాయకులు ప్రశ్నించారు.''మీరు ప్రభుత్వం ఇచ్చిన పదవులను పదులుకోండి,వాళ్లు బరాబర్ దిగివస్తారు.బీసీ బిడ్డల ఆకాంక్షలు నెరవేరుతాయి''అని వారు బలంగా అభిప్రాయపడ్డారు.రిజర్వేషన్ నమోదు చేయకుంటే ఆయా పార్టీలలో ఉన్న బీసీ నాయకులు పదవులను వదులుకుని ఉద్యమంలో భాగం కావాలని సంఘం డిమాండ్ చేసింది.బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకులను నిలదీయాలని,బీసీ బిడ్డల వైపు దృఢంగా నిలబడాలని పిలుపునిచ్చారు.

## సిఐకి ఫిర్యాదు

ప్రజాపక్షం/ఆర్మూర్: ఆలూర్ మండల కేంద్రంలో గురువారం రాత్రి బంజా జూన్ అనే యువకుడు బస్సు ఆపి దాడి చేస్తున్న విషయాన్ని జర్నలిస్టు గంధం చిరంజీవి తెలుసుకుని మీడియా కవరేజ్ వృత్తి రీత్యా అక్కడికి వెళ్లి జరుగుతున్న దృశ్యాలను వీడియో తీయగా నువ్వు ఎందుకు వీడియో తీస్తున్నావురా అని జర్నలిస్టు చిరంజీవిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ చరవాణిలో బెదిరిస్తూ దాడికి దిగడంతో శనివారం నవనాథపురం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు సంజీవ్ పార్డేమ్ ప్రధాన కార్యదర్శి తమ్మి వినోద్‌ల ఆధ్వర్యంలో ఆర్మూర్ పోలీస్‌స్టేషన్‌లోని సిఐ సత్యనారాయణకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సంజీవ్ పార్డేమ్ కార్యదర్శి తమ్మి వినోద్‌లు మాట్లాడుతూ వృత్తిలో భాగంగా న్యూస్ కవరేజ్ కోసం అక్కడికెళ్ళి జర్నలిస్టుపై ఓ యువకుడు అనుచిత వ్యాఖ్యలు చేయటం బాధాకరమని ఇటువంటివి మళ్లీ జరగకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు ఇచ్చిన వారిలో అమృతల శ్రావణ్, మహేష్, దినేష్, నితీష్, గణేష్, వెంకటేష్‌గుప్తా, సురేష్, హనీఫ్ ఉన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాపక్షం/భీమ్‌గల్: మండల కేంద్రంలో నంది గల్లీలో వరి కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ శివసాయి నర్సయ్య సిబ్బందితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో రవి, నర్సయ్య, సురేందర్, సతీష్, మహేష్, స్వామి, రాజు, లింబాద్రి, బాలయ్య, దశగౌడ్ పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఏర్పాటు

ప్రజాపక్షం/మాక్లూర్ : మండలంలోని చిక్లీ గ్రామ నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం నిర్వహించారు. గ్రామ అధ్యక్షునిగా దిటి భూమయ్య, క్యాషీయర్‌గా ద్యాగ నరేష్‌ను 14 మంది కార్యవర్గ సభ్యులతో నూతన బాడీని ఏర్పాటు చేశారు. గ్రామాభివృద్ధి పనులకు తోడ్పడాలని గ్రామస్తులు సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు మొదలైన రోడ్డు పనులు



ప్రజాపక్షం/భీమ్‌గల్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బ తిన్న భీమ్‌గల్ నుండి బడాభీమ్‌గల్ వెళ్లే ఆర్‌ఎంబి రోడ్డు పనులు ఎట్టకేలకు శుక్రవారం మొదలయ్యాయి. సుమారు 50 రోజుల నుండి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు కన్నెత్తి చూడలేదు. పనులను ప్రారంభించాలని కోరిన పెడచెవిన పెట్టిన అధికారులకు రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ధనసరి సీతక్క చొరవతో పనులు ప్రారంభమయ్యాయి. పనుల ప్రారంభానికి కృషి చేసిన రాష్ట్ర ఖనిజ అభివృద్ధి చైర్మన్ ఈరవత్రి అనిల్కుమార్, రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్, సీడ్ కార్పోరేషన్ చైర్మన్ సుంకెట అన్వేష్‌రెడ్డి,లకు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొదిరె స్వామి, పట్టణ అధ్యక్షులు జెజె నర్సయ్య, మాజీ ఎంపీపీ కన్నె సురేందర్, మల్లెల లక్ష్మణ్, దేవేందర్, వాక మహేష్, సర్వసమాజ్ అధ్యక్షులు నీలం రవి, ఉపాధ్యక్షులు గంగామోహన్, గంగారపు లింబాద్రి, జలందర్, షాదుల్లా, ఆర్‌ఎంబి ఎఈలు పాల్గొన్నారు.

## జస్టిస్ గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం..




ప్రజాపక్షం/నిర్మల్ రూరల్: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి పై దాడి అంటే రాజ్యాంగం మీద దాడి చేసినట్టేనని ఎమ్మార్పీఎస్ నిర్మల్ జిల్లా ఇన్చార్జ్ గండమల్ల నాగభూషణ్ అన్నారు.శుక్రవారం నిర్మల్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజే మీద జరిగిన దాడి వెనుక ఉన్న ఎంతటి శక్తులనైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.గవాయి దళితుడు కావడం వల్లనే ఈ దాడి జరిగిందని మండిపడ్డారు.సీజే పై దాడిని ఖండిస్తూ..ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.ఈనెల 13న జిల్లా కలెక్టరేట్ వద్ద,17న అన్ని మండల కేంద్రాల్లో నిరసన చేపడతామన్నారు.22న హైదరాబాద్ లో పెద్ద ఎత్తున భారీ నిరసన ర్యాలీ,ప్రదర్శన ఉంటుందన్నారు.ఈ కార్యక్రమానికి అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున కదిలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎంఎస్పి జాతీయ నాయకులు నందకుమార్,ఎంఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి మురళీకృష్ణ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి శ్రీనివాస్,నాయకులు శనిగారపు రవి,రాజు,శంకర్,లక్ష్మణ్,అరుణ్,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌కు గ్లోబల్ బెస్ట్ టీచర్ రోల్ మోడల్ 2025 అవార్డు



ప్రజాపక్షం/ఖానాపూర్ : అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా న్యూ ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో నిర్వహించిన జాతీయ అవార్డుల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఖానాపూర్ మండల మస్కాపూర్ జెడ్‌పిఎస్ఎస్ పాఠశాల గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీ జాడి శ్రీనివాస్ కి''గ్లోబల్ బెస్ట్ టీచర్ రోల్ మోడల్ అవార్డు 2025'' లభించింది.ఈ సందర్భంగా మస్కాపూర్ గ్రామ ప్రజలు జాడి శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు.వారు మాట్లాడుతూ గణితశాస్త్ర బోధనలో సృజనాత్మక పద్ధతులు అవలంబించి,విద్యార్థుల్లో నేర్చుకునే ఆసక్తి పెంపొందించడంలో ఆయన విశేష కృషి చేశారని,తన మార్గదర్శకత్వంలో 116 మంది విద్యార్థులు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షలో స్కాలర్‌షిప్ సాధించారు.అలాగే జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి 2020)అమలులో భాగంగా జాతీయ స్థాయిలో నిర్వహించిన కార్యక్రమాల్లో సక్రియంగా పాల్గొని,గణితశాస్త్ర రంగంలో విద్యా సంస్కరణలకు తోడ్పడ్డారని,ఆయన కృషితో మస్కాపూర్ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్య 840 మందికి పెరిగింది.ఇలా పిల్లల భవిష్యత్ కోసం కష్టపడే ప్రతి ఉపాధ్యాయునికి పిల్లల మనసులో సముచిత స్థానం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ విడిసి సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## జన సురక్ష సాచురేషన్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పన..



ప్రజాపక్షం/దస్తురాబాద్: శుక్రవారం దస్తురాబాద్ మండలంలోని అకొండపేట గ్రామంలో, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ ఆధ్వర్యంలో జన సురక్ష సాచురేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు, మహిళా స్వయం సంఘాలకు ఆర్థిక భాగస్వామ్యం, జన్ ధన్ ఖాతాలు, కేవైసీ ప్రాముఖ్యత, రుణాలు, సైబర్ నేరాలు, అప్రమత్తత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలలో బ్యాంకు అధికారులు,మహిళా స్వయం సంఘాల సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## దిలావర్‌పూర్ పోషణ మాసం..

ప్రజాపక్షం/దిలావర్‌పూర్: జాతీయ పోషణ మాసం(న్యూట్రిషన్ మంత్) కార్యక్రమం దిలావర్‌పూర్‌లో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేయడం,కొత్తగా ఘన ఆహారం మొదలుపెట్టే పిల్లలు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీడీపీఓ నాగలక్ష్మి ,ఏసీడీపీఓ మానస,సూపర్‌వైజర్ ప్రసూన కుమారి హాజరయ్యారు.వీరితో పాటు ఎంపీఓ గోవర్ధన్,సెక్రటరీ సునీల్ కూడా పాల్గొన్నారు.అనంతరం ఎంపీఓ గోవర్ధన మాట్లాడుతూ గర్భిణీలు,తల్లులు,పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు.

## జిల్లా కాంగ్రెస్ నగర అధ్యక్ష పదవులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాపక్షం/నిజామాబాద్: జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవులను నియమించే ప్రక్రియను ఏఐసిసి నుండి జిల్లాకు అబ్జర్వర్‌గా నియమించిన రిజ్వాన్ అర్షద్, కర్ణాటక ఎమ్మెల్యే జిల్లాకు రావటం జరుగుతుందని ఆయన ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల నియామకం ప్రక్రియ కొనసాగుతుందని జిల్లా అధ్యక్షులు మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి కావలనుకున్న ఆశావహులు ఆదివారం అక్టోబర్ 12 ఉదయం ఉదయంలోపు మీ దరఖాస్తులను జిల్లా కాంగ్రెస్ భవన్‌లో సమర్పించాలని కోరారు.

## ప్రభుత్వ కళాశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో కమ్మర్‌పల్లి ప్రభుత్వ ఆస్పత్రి ఆశ నోడల్ ఆఫీసర పద్మలత మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే చదువులో, క్రీడల్లో రాణించగలరని అదేవిధంగా విద్యార్థినిలు ఎలాంటి సందర్భంలోనైనా మానసిక ధైర్యాన్ని కోల్పోవద్దని, పరీక్ష సమయంలో కూడా సానుకూల దృక్పథంతో చదివి మంచి మార్కులు తెచ్చుకుని విజయం సాధించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు మధు, రాజ్‌కుమార్, వైష్ణవి, వెంకటేష్, గంగాధర్, మురళీకృష్ణ, స్వాతి, స్రవంతి, ఏఎన్ఎంలు కృష్ణవేణి, స్వరూప, ఆశ వర్కర్లు హారిక, శోభ, స్వరూప పాల్గొన్నారు.

## కుక్కల బెడదతో ఇబ్బందులు

ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలో కుక్కలు విచ్చలవిడిగా స్వైరవిహారం చేస్తుండటంతో ప్రజలు రోడ్లపై నడవాలంటేనే భయాందోళనకు గురవుతున్నారు. దీంతో ఎక్కడ చూసినా పదుల సంఖ్యలో కుక్కలు వీధుల్లో స్వైరవిహారం చేస్తున్నాయి. ఎక్కడ చూసినా కుక్కలు ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. మండల కేంద్రంలోని పోచమ్మగల్లీలో కుక్కలు ఉండటంతో గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పంచాయతీ అధికారులు పట్టించుకుని ప్రజలను వాటి బారి నుండి రక్షించాలని కోరుతున్నారు.